


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

సోమవారం 4 నవంబర్ 2024 9 పేజీలు




# ధాన్యం కుప్పలతో..

# రైతుల పడిగాపులు

## - కొనుగోలు కోసం ఎదురుచూపు



సూర్య, హుజురాబాద్

ఆరుగాలం కష్టపడి.... పంటలు పండించిన రైతన్న.... ధాన్యం కొనుగోలు కాక... పండించిన ధాన్యం కుప్పల మధ్య ప్రభుత్వం వడ్లను ఎప్పుడు కొనుగోలు చేస్తుందా...అని రైతన్న పడిగాపులు కాస్తున్నాడు. ఖరీఫ్ సీజన్ లో రైతులు పంట చేతికి వచ్చిన తరువాత కోసిన ధాన్యాన్ని రైతులు పొలాల వద్ద, రోడ్ల కిరువైపులా ఆరబోశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడంతో మార్కెట్ యార్డుల్లో ఇతర ప్రాంతాల్లో రైతులు తమ ధాన్యాన్ని కుప్పలుగా పోసి ప్రభుత్వం ఎప్పుడు కొనుగోలు చేస్తుందో అని ఎదురుచూస్తున్నారు. హుజురాబాద్ మండలంలో 22, 418 ఎకరాల్లో రైతులు వరి సాగు చేశారు. ఇందులో సుమారు 900 ఎకరాలు దొడ్డు రకం కాగా 21, 353 ఎకరాల్లో సన్న రకం ధాన్యాన్ని రైతులు పండించారు. దాదాపుగా వరి కోతలు పూర్తికావస్తున్నాయి. ప్రభుత్వం ఏ గ్రేడు ధాన్యానికి మద్దతు ధర 23 20 రూపాయలు ప్రకటించగా బి గ్రేడ్ ధాన్యానికి 2300 రూపాయలు మద్దతు ధర ప్రకటించింది. బాగా సన్న రకం ధాన్యానికి అదనంగా 500 రూపాయలు ఇస్తామని ప్రకటించింది.

2లో

# రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## - ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

సూర్య-సుల్తానాబాద్



ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్విని యోగపరుచుకోవాలని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింత కుంట విజయ రమణ రావు అన్నారు. ఆదివారం మండ లంలోని కందు నూరిపల్లి, సుగ్లంపల్లి గ్రామాలల్లో ఐకేపి, సింగిల్ విండో ద్వారా ఏర్పాటు చేసిన ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే విజయ రమణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను సన్న రకం ధాన్యం వేసుకోమని చెప్పి రైతులను దివాలా తీయించిందని విమర్శిం చారు. కాంగ్రెస్ ప్రభు త్వంలో సన్న రకం ధాన్యానికి అదనంగా ఐదు వందల రూపాయల బొనస్ అందజేస్తున్నామని అన్నారు.

2లో

# కార్తీక మాసం భక్తుల రద్దీ

## - కోడె మొక్కులు చెల్లించి, స్వామివారిని దర్శించుకున్న భక్తులు

## - భక్తుల రద్దీతో కిక్కిరిసిన ఆలయ ప్రాంగణం

సూర్యా వేములవాడ

2లో





వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం కార్తికమాసం రెండవ రోజు ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. ఈ సందర్భం గా భక్తులు స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయం లో దీపాలు వెలిగించి, స్వామివారిని కొలిచారు.

# ధాన్యం కుప్పలతో.. రైతుల పడిగాపులు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మండలంలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి సింగిల్ విండో లతోపాటు డీసీఎంఎస్ ఐకెపి లు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తారు. హుజురాబాద్ సింగిల్ విండో కింద ఆరు కొనుగోలు కేంద్రాలు తుమ్మనపల్లి సింగిల్ విండో కింద నాలుగు కొనుగోలు కేంద్రాలు జూపాక సింగిల్ విండో కింద 6 కొనుగోలు కేంద్రాలు డిసిఎంఎస్ ఆరు కొనుగోలు కేంద్రాలను ఐకెపి ఆధ్వర్యంలో ఒక కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తారు. పంట చేతికొచ్చి ధాన్యం రైతులు విక్రయించాలంటే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి. కొంతకాలం పాటు కొనుగోలు కేంద్రాలను కూడా ప్రభుత్వం ప్రారంభించకపోవడంతో రైతులు ఆందోళన చెందారు. తాము పండించిన ధాన్యం రోడ్లపైన మార్కెట్ యార్డుల లో ఆరబోసి ఎదురుచూస్తున్నారు. రైతుల నుంచి తీవ్ర ఒత్తిడి రావడంతో ప్రభుత్వం కొన్ని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సింగిల్విండోలకు సూచించగా వారు కొనుగోలు కేంద్రాలను



ప్రారంభించారు. అయితే కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైనప్పటికీ వాటిని కొనుగోలు చేయడానికి మిల్లుల కేటాయింపు ప్రభుత్వం చేయకపోవడంతో దాన్యమంతా ఎక్కడికక్కడ ఉండిపోయింది. ప్రభుత్వం చెప్తున్న నియమ నిబంధనలు రైస్ మిల్లర్లు అంగీకరించక పోవడంతో కేటాయింపులు అలాగే మిగిలిపోయాయి. కేవలం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు తప్ప కొనుగోలు జరగడం లేదు. కొనుగోలు జరగాలంటే మిల్లుల కేటాయింపు జరగాలి. ప్రభుత్వం నుండి ఎలాంటి ఆదేశాలు రాకపోవడంతో సింగిల్ విండో అధికారులు ఏమి చేయలేని పరిస్థితుల్లో ఉన్నారు అటు రైతుల నుంచి వారిపై ఒత్తిడి పెరుగుతుంది. వారు రైతులకు ఏమీ చెప్పలేక మదన పడుతున్నారు.

గత సీజన్లో సుమారు లక్ష క్వింటాల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేశారు. రైతుల కోసం హుజురాబాద్ మండలంలో లక్ష గన్ని బ్యాగులు అవసరమయ్యాయి. అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా తయారైంది రైతుల పరిస్థితి. తమ ధాన్యాన్ని మార్కెట్ యార్డుల్లో కొనుగోలు కేంద్రాల వద్ద రోడ్లపై ఆరబోసి ప్రభుత్వ ప్రకటన ఎప్పుడు వస్తుందని ఎదురుచూస్తున్నారు. ఇదే సమయంలో అకాల వర్షాలు పడుతుండడంతో ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దవుతుంది. కొన్ని ప్రాంతాల్లో ఆరబోసిన ధాన్యం వర్షం దాటికి కొట్టుకొని పోతుండడంతో రైతులు నష్టపోతున్నారు. మార్కెట్ యార్డుల్లో, కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబోసిన ధాన్యం కుప్పలు వద్ద గత 15 రోజులుగా రైతులు ఎదురుచూస్తున్నారు. ఉదయం ధాన్యాన్ని ఆరబెట్టడం సాయంత్రం కాగానే దగ్గరికి చేర్చి వర్షం త కారణంగా తడవకుండా ఉండడం కోసం పర్దాలు కప్పడం చేస్తున్నారు. దినదిన గండంగా రైతుల పరిస్థితి ఉంది అని ఆవేదన చెందుతున్నారు.

### తొందరగా కొనుగోలు చేయాలి
### - రాజు



ధాన్యం కోసి కుప్పలుగా వేసి పది రోజులు అవుతున్నప్పటికీ ప్రభుత్వం కొనుగోలు చేయడం లేదని వెంటనే కొనుగోలు చేయాలని కందుగులకు చెందిన రైతు రాజు అన్నాడు.

### ఎన్నాళ్ళు ఎదురుచూపు
### - మల్లేష్



మార్కెట్ యార్డుల్లో ఆరబోసిన ధాన్యంతో రైతులు ప్రభుత్వం ఎప్పుడు కొనుగోలు చేస్తుందని ఎదురు చూస్తున్నామని కొత్త పెల్లికి చెందిన రైతు మల్లేష్ అన్నారు.

# కొనసాగుతున్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన

## - నవంబర్ 15 తో పూర్తి

**సూర్య, హుజురాబాద్**

ప్రభుత్వం ఇటీవల అనుమతించిన లే-అవుట్ రెగ్యులేటింగ్ స్కీం (ఎల్ఆర్ఎస్) 2020 దరఖాస్తుల పరిశీలన నేటికీ కొనసాగుతోంది. 2020 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం నాన్ లే అవుట్ ప్లాట్లు కానీ, రిజిస్ట్రేషన్ అయి నిర్మాణం కాకుండా ఉన్న ప్లాట్లను రెగ్యులైజేషన్ చేసుకోవ డానికి దరఖాస్తులు చేసుకోవాలని సూచించింది. కాగా ఎల్ఆర్ఎస్ కోసం లక్షలాది మంది ప్రజలు ఒక వెయ్యి రూపాయలు కట్టి నమోదు చేసుకు న్నారు. కాగా ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ విషయంలో నిర్ణయం తీసుకోకపోవడంతో వాయిదా పడింది. కాగా కాంగ్రెస్ ప్రభుత్వం అక్టోబర్ నుండి ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను అధికారులు పరిష్క రించాలని ఆదేశించింది. దీంతో అక్టోబర్ 15 నుండి నవంబర్ 15 వరకు మున్సిపాలిటీలో, గ్రామపంచాయతీలో పాత దరఖాస్తులను అధికారులు పరిశీలిస్తున్నారు. హుజురాబాద్ మున్సిపాలిటీలో ఎల్ఆర్ఎస్ కోసం 2020 లో 3982 మంది దరఖాస్తులు చేసుకున్నారు. మున్సిపల్ పరిధిలోని దరఖాస్తులను పరిశీలిం చడానికి 30 వార్డులకు గాను కమిషనర్ సమ్మయ్య 30 మంది వార్డు ఆఫీసర్లను కేటాయించారు. వార్డు ఆఫీసర్లు ఒక్కొక్క దరఖా స్తులో ఫోన్ నెంబర్ కు ఫోన్ చేసి మీ




ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిశీలిస్తాం కార్యాలయంలో వచ్చి కలవాలని సూచిస్తూ వారు వచ్చిన తర్వాత ఎల్ఆర్ఎస్‌కు సంబంధించిన డాక్యుమెంట్లను తీసుకొని స్థలం వద్ద ఫోటోలు తీసి వారు ప్రభుత్వానికి ఎన్ని డబ్బులు చెల్లించా లో తెలియచేస్తున్నారు. కాగా ఇప్పటి వరకు 1668 దరఖాస్తులను మాత్రమే పూర్తి చేయగ లిగారు. ఇంకా 2314 దరఖాస్తులు పరిష్కరిం చాల్సి ఉంది. చివరి తేదీ నవంబర్ 15గా నిర్ణయించినప్పటికీ లక్ష్యం పూర్తి కావాలంటే ఈ సమయం సరిపోయేలా లేదు. ఇదిలా ఉండగానే అదే అధికారులకు సమగ్ర కుల గణన సర్వే బాధ్యతలు కూడా ప్రభుత్వం అప్ప చెప్పడంతో ఎల్ఆర్ఎస్ పూర్తి కావాలంటే మరింత సమయం పట్టే అవకాశం ఉంది.

**ప్రజలు ముందుకు రావాలి**
**- కమిషనర్ సమ్మయ్య**



ప్రభుత్వం అవకాశం కల్పించినందున తమ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు పరిష్కరించుకోవడానికి ప్రజలు త్వరపడాలని, వారికి అన్ని విధాల అధికారులు సహాయపడతారని మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య అన్నారు.

**వేగంగా పరిష్కరించడానికి చర్యలు**
**- అశ్విని గాంధీ**



మున్సిపల్ పరిధిలోని ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు త్వరగా పరిష్కరించేందుకు 30 మంది అధికారులను నియమించామని, వారి ద్వారా వేగంగా పరిష్కరిం చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు టీఎస్ ఓ. అశ్విని గాంధీ అన్నారు.

# ధాన్యం సేకరణ వేగంగా చేపట్టాలి

- పలు కొనుగోలు కేంద్రాల్లో దాన్యం సేకరణను ప్రారంభించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- రైతులకు ఇబ్బందులు రాకుండా చర్యలు
- హాజరైన అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్

**సూర్య, గంభీరావుపేట**



సూర్య ఎఫెక్ట్

ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. జిల్లాలో రైతులు పండించిన ధాన్యం సేకరణకు ఇప్పటికే 222 కొనుగులు కేంద్రాలు ప్రారంబించామని వెల్లడించారు. ధాన్యం రాకను గమనిస్తూ మరిన్ని కేంద్రాలు ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. ఆయా కొనుగోలు కేంద్రాల్లో తేమ శాతం సరిగా ఉన్న ధాన్యం సేకరణ మొదలు పెట్టాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో తమ ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. గ్రేడ్ ఏ రకానికి క్వింటాలుకు రూ. 2320, సాధారణ రకానికి క్వింటాలుకు రూ. 2300 ఉందని తెలిపారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇక్కడ జిల్లా పౌర సరఫరాల అధికారి వసంత లక్ష్మి, జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ రజిత, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, తహసీల్దార్ భూపతి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక మాసం భక్తుల రద్దీ

**సూర్యా వేములవాడ**

సాయంత్రం సామూహిక కార్తిక దీపో త్సవం, సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. భక్తులకు ఎలాం టి ఇబ్బందులు కలగకుండా దేవాలయ అధికారులు ప్రత్యేక ఏర్పా ట్లు నిర్వహించారు. ఎప్పటికప్పుడు అధికారులను దేశానిర్దేశం చేస్తూ దేవాలయ ఈవో వినోద్ రెడ్డి పర్యవేక్షిస్తున్నారు.

# రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య-సుల్తానాబాద్**

కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని వివరించారు. రైతులు నాణ్యమైన నిర్ణీత తేమతో కూడిన ధాన్యా న్ని కొనుగోలు కేంద్రాలను తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, కాంగ్రెస్ నాయకులు సాయిరి మహేందర్, పన్నాల రాములు, ముస్త్యాల రవీందర్, చిలుక సతీష్, వేగొలం అబ్బయ్య గౌడ్, సంతోష్ రావు, అమిటిషెట్టి రాయలింగం తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ యువకుడు మృతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ యువకు డు మృతి చెందిన ఘటన కమాన్ పూర్ మండలం గుండారం గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామ స్తుల కథనం ప్రకారం గుండారం గ్రామానికి చెందిన నంది పెద్దులు-వెంకటమ్మ కు నలుగు సంతానం కలరు. మూడో సంతానమైన నంది నరేష్(24) ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో శనివారం రాత్రి నరేశ్ గ్రామ శివారులో పురుగుల మందు తాగి సెల్ ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులకు సమాచారం తెలియజేశాడు. దీంతో కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకుని అక్కడి నుండి నంది నరేష్ ను పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు. పరిస్థితి విషమించడంతో వైద్యులు కరీంనగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లాలని సూచించారు. అక్కడి నుంచి కరీంనగర్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించా రు. ఆదివారం సాయంత్రం పరిస్థితి విషమించి మృతి చెందాడు. నరేష్ మృతికి గల కారణాలు తెలియలేదు.

# ఆదివరాహస్వామి క్షేత్రంలో భక్తుల సందడి

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన స్వయంభు ఆలయంగా పేరొందిన ఆదివరాహ స్వామి పుణ్యక్షేత్రంలో కార్తీక మాసం పర్వంలో భక్తులతో కిటకిటలాడింది. ఈ ఆదివరాహ స్వామి క్షేత్రానికి ప్రతి ఆదివారం భక్తుల సంఖ్య అధికంగా ఉంటుంది. ఇందులో కార్తీక మాసం కావడంతో భక్తుల సంఖ్య మరింత పెరిగింది. ఈ కార్తీక మాసంలో ఆది వరాహ స్వామి క్షేత్రంలో ఇక ప్రతినిత్యం భక్తుల సందడితో కిటకిటలాడ నుంది. అలాగే మండలంలోని ఇతర దేవాలయాలలో కూడా కార్తీక మాసంలో భక్తజనుల సందడి నెలకొననుంది.

# మున్నూరు కాపులు సమాజానికి దిక్సూచిగా నిలబడాలి

- కాపుల హక్కులను పరి రక్షించుకుందాం
- ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

**సూర్య-పెద్దపల్లి**

దారులెన్నైనా ఐక్యతతో కలసి కొట్లాడి మున్నూరు కాపు హక్కులను పరిరక్షించుకుందామని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. రైతులే దేశానికి వెన్నుముక అని, కేసిఆర్ పాలనలో రైతులకు మేలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఎక్కడ ఎన్నికలు జరిగినా కాపు కులస్థుల గెలుపుకు పార్టీలకతీతంగా పని చేయాలని సూచించారు. కులగనన జరిగి తీరాల్సిందేనని, అపుడే కాపుల లెక్క బలం తేలి రాజ్యాధికారం వైపు అడుగులు పడుతాయాని ఆశాభావం వ్యక్తంచేశారు. పెద్దపల్లి మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధు మాట్లాడుతూ రాజకీయంగా కాపులు ఎదగకుండా కొన్ని వర్గాల వారు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని కాపులకు పిలుపునిచ్చారు. అగ్రవర్ణ దోపిడిదారులే రాజకీయంగా ఎదుగుతున్న కాపులను అణిచివేసే కుట్రలకు పాల్పడుతున్నాడని మండిపడ్డారు. కాపులు అప్రమత్తంగా ఉండాలని, అగ్రవర్ణ కుట్రలకు బలికావద్దని సూచించారు. ఈ సమావేశంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనమాల ప్రవీణ్ కుమార్, జిల్లా అధ్యక్షులు అనుమాల మహేష్, యువత రాష్ట్ర అధ్యక్షులు బండి సంజీవ్, జిల్లా అధ్యక్షులు తొగరి సురేష్, నాయకులు ఎడ్ల రవి, డాక్టర్ రాజ్ కుమార్, అనిల్, కిషన్, బాలకృష్ణ, రాజేందర్, తోట కాంతయ్య, పూదరి కిషన్, దాసరి రాజేశం, ధర్మారం మండల అధ్యక్షుడు తన్నీరు రాజేందర్ కాపు ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, సంఘం నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com



# రాజకీయాలకు అతీతంగా వైద్య సేవలు అందిస్తాం

## - ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**

రాజకీయాలకు అతీతంగా వైద్య సేవలు అందిస్తామని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. ఆదివారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఆపి ప్రివెంటివ్ హెల్త్ క్లినిక్ జగిత్యాల జిల్లా ఆద్వర్యంలో జగిత్యాల రూరల్ మండలం గుట్రాజ్ పల్లి గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరం, ఉచిత మందుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు వైద్యం విషయం లో నిర్లక్ష్యం చేయవద్దన్నారు. వైద్యులు సామాజిక సేవలో మొదటి వరుసలో ఉండాలని సూచించారు. జగిత్యాల డయాగ్నిస్టిక్‌లో 135



రోగాలకు ఉచిత పరీక్షలు చేస్తారు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మెడికల్ కాలేజి, సూపర్ స్పెసిలిటీ ఆసుపత్రి ఏర్పాటుతో ప్రజలకు నాన్యమైన వైద్య సేవలు అందుతాయని తెలిపారు. ఉచిత వైద్య శిబిరాన్ని పజలు సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సెక్రటరీ మంచాల కృష్ణ, ప్యాక్స్ చైర్మెన్ సందీప్ రావు, రోటరీ క్లబ్ సభ్యులు, జిల్లా ఎస్సి ఎస్టి మానిటరింగ్ కమిటీ సభ్యులు టివి సూర్యం,డిప్యూటీ డిఎం అండ్ హెచ్వో శ్రీనివాస్, డా.జైపాల్ రెడ్డి, నాయకులు బాల ముకుందం, గడ్డం నారాయణ రెడ్డి, చెరుకు జాన్, మహేశ్వర్ రావు, చిర్ర నరేష్, అంజయ్య, మల్లయ్య, పరశు రామ్ గౌడ్, రాజేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్, గంగా రాజం, గంగన్న, మహేష్, శ్రీపాల్, తిరుపతి, మోహన్, మల్లేష్, రమేష్, సత్యనారాయణ రావు, అంజి రెడ్డి, బీరయ్య, వైద్యులు, ఆశా వర్కర్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ అధ్యక్షుడిగా కస్తూరి ప్రవీణ్

**సూర్య ధర్మపురి**



ధర్మపురి నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడి యా అధ్యక్షుడిగా కస్తూరి ప్రవీణ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ కేంద్రంలోని ఎస్ఆర్ఆర్ గార్డెన్స్‌లో ఆదివారం నియోజకవర్గ మెయిన్ స్ట్రీమ్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ధర్మపురి నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొని కమిటీని ప్రకటిం చారు.ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ అధ్యక్షుడిగా కస్తూరి ప్రవీణ్ ఏబీఎన్ ఆంధ్రజ్యోతి, ప్రధాన కార్యదర్శిగా లింగంపల్లి రమేష్ హెచ్ఎం టీవీ, ఉపాధ్యక్షుడిగా రాజ్ వినోద్ జీ న్యూస్ తెలుగు,కోశాధికారిగా కర్ణాల నాగరాజు ఎన్టీవీ, గౌరవ అధ్యక్షుడిగా స్థంబం కాడి శ్రీనివాస్ టిన్యూస్, ముఖ్య సలహాదారులుగా ఉత్తెం పెద్దన్న బిగ్ టీవీ, వడ్లూరి రవీందర్ టీవీ5, కార్యవర్గ సభ్యులుగా శ్రీకాంత్ ఈటీవీ, రాజేందర్ వి6 న్యూస్, ముత్తినేని శ్రీనివాస్ బీఆర్కె న్యూస్, అంజి మైత్రి ఛానల్, ప్రశాంత్ ఎస్6 న్యూస్, గాండ్ల స్వామి 6టీవీ, చంద్రమౌళి 10టీవీ, స్వామి టీవీ9, శ్రావణ్ శ్వేతా, ఎస్‌విస్సి ఛానల్, రంగు శ్రీనివాస్ రాజ్ న్యూస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## నూతన కార్యవర్గం ఏర్పాటు

**సూర్య జగిత్యాల టౌన్**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ శ్రీ శక్తి గణపతి సర్కిల్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ బి నరేష్, గౌరవ సలహాదారులుగా గాజోజు శివకుమార్, చందు, బండ స్వామి, రంగు రాజయ్య, అధ్యక్షులుగా శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా శీలం ప్రవీణ్, ఉపాధ్యక్షులుగా ఉప్పలంచ శ్రీనివాస్, తిరుపతి గౌడ్, పొన్నం నరేందర్, సహాయ కార్యదర్శులుగా కడమండ రాజ్ కుమార్, రాచర్ల ప్రవీణ్, ప్రవీణ్ రెడ్డి, కోశాధికారిగా సింహరాజు సూర్యనారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా తుమ్మనపల్లి భాస్కర్, దువ్వాసి ప్రభాకర్, ప్రచార కార్యదర్శిగా గడ్డల హరికృష్ణ, సాంస్కృతిక కార్యదర్శులుగా బోర గళ్ళ సాయి, గాజోజు విజయ్ కుమార్‌తో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

## పిఎస్ఆర్ అభిమానికి, ఆత్మీయ పరామర్శ

**సూర్య ఎండపల్లి**



మండలంలోని పాత గూడూరు గ్రామానికి చెందిన పిఎస్ఆర్ అభిమాని మాజీ గ్రామ వార్డు సభ్యులు గంగాధరి మల్లే శం ఇటీవల పాముకాటుకు గురై కరీంనగర్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నరు, ఈ విషయం తెలుసుకున్న పొనుగోటి శ్రీనివాస రావు (బాపు) మంజుల దంపతులు బాధితున్ని పరామర్శించి, 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి తన అభిమానిపై ఉదారతను చాటారు.

## ఆటో యూనియన్ అధ్యక్షుడిగా సంపత్

**సూర్య మెట్‌పల్లి**



మెట్‌పల్లి ఆటో యూనియన్ డిపో చౌరస్తా నూతన అధ్యక్షునిగా రంగు సంపత్ గౌడ్ ఎన్నికయ్యాడు. ఆదివారం నిర్వహించిన ఎన్నికల్లో గౌరవ అధ్యక్షుడిగా పూదరి నర్సా గౌడ్, ఉపాధ్యక్షుడిగా ఎస్.నరేందర్ క్యాషియర్‌గా కుడుముల లక్ష్మణ్, సెక్రెటరీ రైటర్ గా శ్రీ భష్పం నరేందర్, దాసరి బుచ్చయ్య, రాజు, సాయికుమార్ ,పోచయ్య యాదవ్, రవి తేజ, ఐలయ్య, జి రాంరెడ్డి,రంగు రాజా గౌడ్ సంఘ సభ్యులుగా ఎన్నికైనట్లు. ఎన్నికల కమిటీ సభ్యులు తెలిపారు. తమ ఎన్నికలకు సహకరించి సంఘ సభ్యులకు ఎన్నికైన నూతన కార్య వర్గం కృతజ్ఞతలు తెలిపారు.ఎన్నికైన వారిని సంఘ సభ్యులు సన్మానించారు.

## జువ్వాడి అంతిమ యాత్రలో పాల్గొన్న అడ్లూరి

**సూర్య ధర్మపురి**



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ధర్మపురి దేవస్థానం మాజీ చైర్మన్, తిమ్మాపూర్ మాజీ సర్పంచ్, మాజీ మండల పరిషత్ వైస్ ప్రెసిడెంట్ జువ్వాడి సూర్యరావు అనారోగ్యంతో మృతి చెందగా వారి అంతిమయాత్రలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఆదివారం ధర్మపురి మండలం తిమ్మాపూర్ గ్రామంలోనీ సూర్యారావు నివాసంలో ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగ రావులతో కలిసి సూర్యారావు పార్థివదేహానికి నివాళులర్పించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



అనంతరం నిర్వహించిన వారి అంతిమ యాత్ర, దహన సంస్కారాల కార్య క్రమంలో పాల్గొన్నారు. వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య జగిత్యాల అర్బన్**

జగిత్యాల పట్టణంలోని వికెబి గార్డెన్‌లో ఆదివారం శారద విద్యానిలయం ఉన్నత పాఠశాలలో 1993-94 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ముప్పై సంవత్సరాల తర్వాత కలుసుకున్న మిత్రులు చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆట పాటలతో రోజంతా ఉత్సాహంగా గడిపారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఇరవై మంది ఉపాధ్యాయులను శాలువా, మేమెంటోతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గడ్డల కిరణ్, సిరిపురం శ్రీనివాస్, పెండెం మహేందర్, లవంగ రాజేందర్, మోగులోజి ప్రవీణ్, రాచర్ల భూషణ్, చంద శ్రీనివాస్, రాగిల్ల వెంకటేష్, తిరుపతి, అజిత్, కడకుంట్ల జగదీశ్వర్, కరబూజ రవీందర్, దొంతుల ప్రవీణ్, బోగ ప్రవీణ్, కట్లకుంట శంకర్, ముల్క శైలజ, అంబటి మాధవి, శిరిష, శశికళ, సూచిత్ర, రోజ పాల్గొన్నారు.



## ఘనంగా యమద్వితీయ వేడుకలు

**సూర్య ధర్మపురి**



ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో యమద్వితీయ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. యమ ద్వితీయ పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీలక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం నకు అనుబంధ దేవాలయమైన శ్రీ యమధర్మరాజు వారి దేవాలయం లో ఆదివారం స్వామి వారికి రుద్రాభిషేకం, మన్యసూక్తం, ఆయుష్య సూక్తంతో అబిషేకం, ఆయుష్యహెూమం, హరతి, మంత్రపుష్పం తదితర కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్య నిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ, సూపరింటెండెంట్ ద్యావళ్ళ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, అర్చకులు నేరెళ్ల సంతోష్ కుమార్, వొద్దిపర్తి కళ్యాణ్ కుమార్, బొజ్జ సంతోష్ కుమార్, బొజ్జ సంపత్ కుమార్, బొజ్జ రాజగోపాల్, ప్రదీప్ కుమార్, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

**- సీఐ నిరంజన్ రెడ్డి**

**సూర్య మెట్‌పల్లి**



లారీలలో ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మెట్‌పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న లారీని పోలీసులు పట్టుకున్నారు. పట్టణంలోని బస్ డిపో వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా టీఎస్ 16 యుఎ 0006 నంబర్ గల లారీని తనిఖీ చేసి డ్రైవర్‌ను విచారించగా కథలపూర్ నుండి అక్రమంగా నిజామాబాద్‌కు ఇసుక తరలిస్తున్నట్లు ఒప్పుకున్నాడని. లారీ డ్రైవర్, ఓనర్‌పై కేసు నమోదు చేసి తదుపరి చర్యల కోసం రెవెన్యూ అధికారులకు ఇసుక లారీని అప్పగించినట్లు సిఐ తెలిపారు.

## వసతి గృహ విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంపులో గల ఎస్సి బాలుర వసతి గృహ విద్యార్థుల తల్లిదండ్రులతో వసతి గృహ కార్యాలయంలో ఆదివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వసతి గృహ సంక్షేమ అధికారి శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రలోని ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ వసతి గృహాలు, గురుకుల విద్యార్థులకు కాస్మోటిక్ చార్జెస్, డైట్ చార్జెస్ పెంచడం జరిగిందన్నారు. ఈ చార్జీలు ఈ నెల 1 నుండి అమలులోకి వచ్చాయని పెరిగిన చార్జెస్‌కి అనుగుణంగా నూతన మెనూ ఏర్పాటు గురించి తల్లి తండ్రుల నుండి సూచనలు తీసుకోవడం జరిగిందన్నారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీ తరపున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు రమేష్, లక్ష్మీ నర్సయ్య, సభ్యులు భాగ్య, లాస్య, స్వప్న, ఇతర విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులు తల్లిదండ్రులు, సిబ్బంది కలిసి సహపంక్తి భోజనం చేసారు.

## రక్తదాన సంధానకర్తకు జాతీయ సేవారత్న అవార్డు పురస్కారం

**సూర్య- కోరుట్ల**



రక్తదాన సంధానకర్త, సామాజిక వేత్త, ప్రాణదాత అయినటువంటి కోరుట్ల పట్టణానికిచెందిన కటకం గణేష్ 2024 జాతీయ సేవా రత్న అవార్డును అందుకున్నారు. అంజలి వీడియో గ్రూప్, అంజలి టీవీ పదవ వార్షికోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని కాకతీయ మహానంది 2024 అవార్డుల ప్రధాన ఉత్సవం హనుమకొండలో నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల పట్టణానికి చెందిన సామాజికవేత్త రక్తదాన సంధాన కర్త ప్రాణదాత అయినటువంటి కటకం గణేష్‌కు జాతీయ సేవా రత్న అవార్డును సంస్థ చైర్మన్ కామిశెట్టి రాజు చేతుల మీదుగా అంద జేశారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు వివిధ జిల్లాలో రక్తదానం చేయించడంలో కటకం గణేష్ ముందున్న సందర్భంగా ఆయనకు ఈ అవార్డుతో సత్కరించడం జరిగింద న్నారు. అన్ని దానాల కన్నా రక్తదానం ఎంతో గొప్పదని, ఒకరికి రక్తదానం చేస్తే ముగ్గురినీ కాపాడుకోవచ్చునని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని ఆదుకునేందుకు యువత ముందుండి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలువాలని ఆయన కోరారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

పెద్దపల్లి
సోమవారం 4 నవంబర్ 2024 5


# అన్ని రంగాల్లో మున్నూరు కాపులు ముందుండాలి

## - సమాజానికి దిక్సూచిగా నిలబడాలి - రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య-పెద్దపల్లి రూరల్**

మున్నూరు కాపులు అన్ని రంగాల్లో ముందుండాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మున్నూరు కాపు రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్ ఆధ్వర్యంలో కాపు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని పెద్దపల్లి పట్టణం బంధంపల్లిలోని స్వరూప గార్డెన్‌లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధు హాజరయ్యారు. అనంతరం కాపులను ఉద్దేశించి ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ మున్నూరు కాపులు ఆర్థికంగా రాజకీయంగా సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. కాపు కులాన్ని పటిష్ఠం చేస్తూ ఇతర కులాల ఆదరణ పొందడం ద్వారా రాజకీయంగా పరింత రానించవచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇతర కులాలతో కలిసి నడిస్తే బిసిలకు రాజ్యాధికారం సరియైన వాటా దక్కుతుంద న్నారు. రాష్ట్రంలో కులాల లెక్క తేల్చేందుకే రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కులగణన సర్వే చేపడుతు న్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 80 వేల మంది ఎన్యుమరేటర్లతో సర్వే చేపడుతున్నామని, 50 ప్రశ్నలతో 150 కుటుంబాలకు ఒక ఎన్యూ మరేటర్ సర్వే



చేస్తారని, సర్వేకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. కులగణన తర్వాత బిసిలకు 52 శాతం రిజర్వేషన్లు దక్కే చాన్సు ఉందన్నారు. ఇటీవల నిర్వహించిన గ్రూప్ 1పరీక్షల్లో 519 పోస్టులకు 33 వేల మంది అభ్యర్థులు హాజరు కాగా 57.11 శాతం బీసీలు ఎంపికయ్యారని గుర్తు చేశారు. ఓసీలు కేవలం 8.9శాతం మాత్రమే ఎంపికయ్యారు అన్నారు. గ్రూప్ 1 పరీక్షలపై జరిగిన రాద్ధాంతం ఒత్తిదేనని తేలిందన్నారు. ఎక్కువ శాతం బీసీలు ఎంపికవ్వడమే ఇందుకు నిదర్శనమని పేర్కొ న్నారు. బీసీలకు కాంగ్రెస్ సర్కార్ మేలు చేస్తుందని హామీ ఇచ్చారు. ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ దారులెన్నైనా ఐక్యతతో కలిసి కొట్లాడి మున్నూరు కాపు హక్కులను పరిరక్షించుకుందామని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవి చంద్ర అన్నారు. రైతులే దేశానికి వెన్నుముక అని, కేసిఆర్ పాలనలో రైతులకు మేలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఎక్కడ ఎన్నికలు జరిగినా కాపు కులస్థుల గెలుపుకు పార్టీలకతీ తంగా పని చేయాలని సూచించారు. పెద్దపల్లి మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధు మాట్లాడుతూ రాజకీయంగా కాపులు ఎదగకుండా కొన్ని వర్గాల వారు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని కాపులకు పిలుపునిచ్చారు.అనంతరం ముఖ్య అతిథులను సంఘం నాయకులు ఘనంగా సత్కరించారు. సమావేశంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనమాల ప్రవీణ్ కుమార్, జిల్లా అధ్యక్షులు అనుమాల మహేష్, యువత రాష్ట్ర అధ్యక్షులు బండి సంజీవ్, జిల్లా అధ్యక్షులు తొగరి సురేష్, నాయకులు ఎడ్ల రవి, డాక్టర్ రాజ్ కుమార్, అనిల్, కిషన్, బాలకృష్ణ, రాజేందర్, తోట కాంతయ్య, పూదరి కిషన్, దాసరి రాజేశం, కాపు ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, సంఘం నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రైతులకు అందుబాటులో ఉండి సేవలందిస్తాం

## - మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, వైస్ చైర్మన్ రాజమల్లు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలందిస్తామని,రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కాల్వ శ్రీరాంపూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు లు అన్నారు. ఆదివారం కాల్వ శ్రీరాంపూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌గా రామిడి తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ గా సబ్బని రాజమల్లుతో పాటు డైరెక్టర్లు పదవి బాధ్యతలు స్వీకరించారు. ముందుగా వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో పూజ నిర్వహించారు. అనంతరం పదవి బాధ్యతలు స్వీకరించారు. పదవి బాధ్యతలు స్వీకరించిన పాలకవర్గాన్ని మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి లంకసదయ్య, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గాజనవేన సదయ్యతో పాటు పలువురు శాలువాలతో పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌గా నియమించిన



పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావుకు, అందుకు సహకరించిన మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ కు, మండల కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని మార్కెట్ పాలకవర్గంతో, రైతులతో కలిసి పనిచేసి మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తనకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జిల్లా మంత్రి శ్రీధర్ బాబుకు కాల్వ శ్రీరాంపూర్ కాంగ్రెస్ మండల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ తో పాటు పలువురు నాయకులు, కుల సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మార్కెట్ పాలకవర్గాన్ని శాలువాలతో ఘనంగా సన్మానించారు. డైరెక్టర్లుగా బాధ్యతలు చేపట్టిన వారిలో కలవేని రాజయ్య, దొమ్మటి రాజయ్య, కదురు మల్లయ్య, ఏనగంటి రవి, చలిగంటి రామచంద్రం, ద్యాగేటి రామచంద్రం, దోబిళ్ళ సంపత్, అబ్దుల్ రసూల్, కోమల మల్లమ్మ, కూనారపు రమేష్, శివరాత్రి కిషోర్, నార్ల విజయ ఉన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గజనవేన సదయ్య, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, ముత్తారం మాజీ సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి ప్రేమ్ కుమార్ నాయకులు తుల మనోహర్ రావు, ఓరుగంటి కొమురయ్య ,దేవేందర్ రావు, ఈద సత్యనారాయణ రెడ్డి, మాదాసి సతీష్, బంగారు రమేష్, పోశాల సదానందం, అటికం శంకరయ్య, పొట్యాల మొండయ్య, కొత్తూరు మొండయ్య, అరెల్లి రమేష్, ఆడెపు రాజు, మొగిలి సదానందం, గాజుల మోహన్, తదితరులు ఉన్నారు.

## చేనేత ఐక్య వేదిక జిల్లా అధికార ప్రతినిధిగా సామల రాజేంద్రప్రసాద్

**సూర్య-సుల్తానాబాద్**



తెలంగాణ చేనేత ఐక్య వేదిక పెద్దపల్లి జిల్లా అధికార ప్రతినిధిగా సుల్తానాబాద్ పట్టణానికి చెందిన పద్మశాలి ప్రొఫెషనల్స్ & ఆఫీషియల్స్ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి సామల రాజేంద్రప్రసాద్‌ను నియమిస్తూ జిల్లా అధ్యక్షులు ఆడేపు శంకర్ ఉత్తర్వులు జారీ చేసారు. ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ పద్మశాలి జాతి చైతన్యం కోసం, చేనేత కార్మికుల సంక్షేమం కోసం తన వంతు భాధ్యతతో నిరంతరం కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీర మోహన్, జిల్లా అధ్యక్షుడు ఆడేపు శంకర్‌లకు రాజేంద్ర ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

## గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం సర్వసభ్య సమావేశం

**సూర్య జూలపల్లి**



జూలపల్లి గ్రామ ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం సర్వసభ్య సమావేశం ఈనెల 8న ఉ: 10 గబీలకు మండల కేంద్రంలోని శ్రీ రావుల మల్లికార్జున స్వామి దేవస్థానం ఆవరణలోని కమ్యూనిటీ హాల్లో నిర్వహించబడుతుందని ఆదివారం ఒక ప్రకటనలో సంఘం సమన్వయ కమిటీ సభ్యులు మారం తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమావేశంలో 2023 ఆర్థిక సంవత్సరం వరకు జరిగిన లావాదేవీలపై చర్చ, నూతన ఓటర్ల నమోదు,లిస్టులో పేర్లు సరిచూసుకొనుట,సహకార సంఘం ఎన్నికల ప్రక్రియపై చర్చ ఉంటుందని గ్రామ గొర్రెల పెంపకం దారుల సహకార సభ్యులు అందరూ సకాలంలో పాల్గొనాలని పేర్కొన్నారు.

## మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం

### - కేశనపల్లి గ్రామ యాదవ సంఘం అధ్యక్షుడు పెగడ కుమార్

**సూర్య ముత్తారం**



ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చిత్రపటాలకు కేశనపల్లి గ్రామ యాదవ సంఘం అధ్యక్షులు పెగడ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో యాదవులు పాలభిషేకం చేశారు. సదర్ ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించినందున ఆదివారం ముత్తారం మండలం కేశనపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. కేశనపల్లి గ్రామ యాదవ సంఘం ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బక్కతట్ల కుమార్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి సింగనవేన సదయ్య యాదవ్, బక్కతట్ల వినీత్ యాదవ్, చుంచు లింగయ్య యాదవ్, సింగనవేన సమ్మయ్య, తాత రాజయ్య యాదవ్, పోసాని కొమురయ్య యాదవ్, ఎన్ రెడ్డి జనార్ధన్ యాదవ్, పాశం రవీందర్ యాదవ్, పాశం మొగిలయ్య యాదవ్, గనవేన భూమయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి చనిపోయిన వృద్ధురాలు

**సూర్య ఓదెల**

మండలంలోని గుంపుల గ్రామానికి చెందిన 60 సంవత్సరాల వృద్ధురాలు పురుగుల మందు తాగి మృతి చెందింది. గుంపుల గ్రామానికి చెందిన వడ్లూరి కొమరమ్మ గత కొంతకాలంగా మన స్థిమితం లేకుండా ఉంటుంది. గత నెల 30 తేదీ రోజు ఏదో అనుకుని పురుగుల మందు తాగడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించి చికిత్స అందించగా, ఆదివారం రోజు పరిస్థితి విషమించి చనిపోయింది. భర్త వడ్లూరి రాజయ్య ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై అశోక్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## రామగిరి ఖిల్లా అభివృద్ధికి రూ.5 కోట్ల కేటాయింపు

### -శ్రీ పాద ట్రస్ట్ చైర్మన్ శ్రీను బాబు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి ఖిల్లా అభివృద్ధికి ఐటీ శాఖ మాత్యులు శ్రీధర్ బాబు రూ.5 కోట్ల నిధులు అభివృద్ధి పనులకు కేటాయించడం జరిగిం దని శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీనుబాబు అన్నారు. ఈ మేరకు ఆయన ఆదివారం బేగం పేట, రత్నాపూర్ గ్రామాలలోని రామగిరి ఖిల్లా పర్యటిం చారు. పురాతన దేవాలయాల అభివృద్ధి పై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి సారించింది అన్నారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి యాదవ్, మండల శాఖ అధ్యక్షుడు రోడ్డ బాపు,బర్ల శ్రీనివాస్,ఖండే పోశం, ముత్యాల శ్రీనివాస్, కొండు అంజన్న,కాటం సత్యం,ఖండే గట్టయ్య, భోగే ప్రకాష్,కుంట చక్రి, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీ-2 జిఎం గా పదవి బాధ్యతలు స్వీకరించిన బండి వెంకటయ్య

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ జనరల్ మేనేజం (ఎస్టేట్స్) కార్పొరేట్ గా విధులు నిర్వహించి బదిలీపై ఆర్జీ-2 ఏరియా జనరల్ మేనేజర్ గా వచ్చిన బండి వెంకటయ్య ఆదివారం నాడు పదవి బాధ్యతలు స్వీకరించారు. వారు ముందుగా జిఎం చాంబర్ నందు పూజ కార్యక్రమం నిర్వహించి భాద్యతలను స్వీకరించారు. ఏరియాలోని అధికారులు మరియు సిఎంఓఎఐ ప్రతినిధులు జిఎం బండి వెంకటయ్య ని కలిసి శాలువాలతో సత్కరించి పుష్పగుచ్చాలు అందించి అభినందనలు తెలిపారు. ఏరియాను తద్వారా కంపెనీని అభివృద్ధి పథంలో నిలుపడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య కోరారు. ఈ కార్యక్రమములో సిఎంఓఎఐ ప్రతినిధి నర్సింహులు, అఫిషియేటింగ్ ఎస్ఓటు జిఎం సంతోష్ కుమార్, వికేపి ప్రాజెక్ట్ అధికారి ఏ.నెహ్రూ, ఏరియా ఇంజనీర్ నరసింహారావు, ప్రాజెక్ట్ ఇంజనీర్ రాజాజీ, సివిల్ డిజిఎం ధనుంజయ, వర్క్ షాప్ డిజిఎం ఎర్రన్న, స్టోర్స్ డిజిఎం సుజన్ మెహ్రా, ఫైనాన్స్ డిజిఎం వెంకట రామచంద్ర, రెస్క్యూ సూపరింటెండెంట్ మాధవరావ్, వికేపి మేనేజర్ రవి కిరణ్, గ్రూప్ ఇంజనీర్ చంద్ర శేఖర్, సిహెచ్ పి ఎస్ఇ సదానందం, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, నిమ్ ఇంచార్జ్ ఎస్డీఎం హుస్సైనీ, సీనియర్ ఎస్టేట్స్ అధికారి సునీత, ఎస్ఇ పర్సేజ్ పండరీనాథ్, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉద్యమకారులకు గుర్తింపు

## - వి. ప్రణవ్ బాబు



**సూర్య, హుజురాబాద్**

కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉద్యమకారులకు సరైన గుర్తింపు లభించిందని, అందువల్లనే ఉద్యమకారుడు ప్రొఫెసర్ కోదండరామ్ కు ఎమ్మెల్సీ పదవి లభించిందని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. ఆదివారం హుజురాబాద్ సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్ లో ప్రజాసంఘాలతో ఎమ్మెల్సీ కోదండరాం మాటా మంత్రి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రణవ్ బాబు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ రావడానికి కృషి చేసిన వ్యక్తి కోదండరాం అని, అలాంటి వ్యక్తికి ఎమ్మెల్సీ ఇచ్చి గౌరవించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, ఎమ్మెల్సీ ఇవ్వడం ద్వారా ఆ పదవికే ఆయన గౌరవాన్ని తీసుకువచ్చారని అన్నారు. పదవీ పొందిన అనంతరం తొలిసారిగా హుజురాబాద్ ప్రాంతానికి విచ్చేయడం సంతోషంగా ఉందని అన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత పదేళ్ల పాటు విధ్వంసం జరిగితే పది నెలల్లో జరిగిన విధ్వంసానికి మార్గం చూపిస్తున్నామని, తెలంగాణ కోసం కొట్లాడిన ఉద్యమకారులను ఆనాటి ప్రభుత్వం విస్మరిస్తే ఈనాటి మా కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో వారికి సముచిత స్థానాన్ని అందిస్తున్నామని అన్నారు. విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడంలో ముందుండే ప్రభుత్వం విద్యావంతులైన ప్రొఫెసర్ హరగోపాల్, సూరేపల్లి సుజాత లాంటి వాళ్ళను విద్యాశాఖ అడ్వైసరీ బోర్డులో నియమించామని, ఆకునూరి మురళీ, పిఎల్ విశ్వేశ్వర్ లాంటి వాళ్ళను విద్యా కమిషన్ లో నియమించామని అన్నారు. అదే విధంగా హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో ఆధునీకరణకు సుమారు రెండున్నర కోట్ల నిధులు కేటాయించామని అన్నారు. భవిష్యత్ లో ఇలాంటి సమావేశాలు జరుగుపుకోవడానికి వీలుగా గత ప్రభుత్వంలో అసంపూర్తిగా నిర్మాణం జరిగిన అంబేద్కర్ భవనానికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి లకు సంబంధించి జమ్మికుంట, హుజురాబాద్ హాస్పిటల్స్‌కు చెరొక పదిహేను లక్షలు ఇప్పటికే కేటాయించామని తెలిపారు. వైద్యుల కొరత ఉన్నది నిజమేనని, దానికి సంబంధించి ఇప్పటికే కలెక్టర్ తో మాట్లాడడం జరిగిందని, త్వరలోనే ఆ సమస్యకు పరిష్కారం చూపిస్తామని అన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రజా, పౌర, సమాజ సమస్యలను నేరుగా తెలుసుకునే అవకాశం ఇచ్చినందుకు నిర్వాహకులను అభినందించారు. గత ప్రభుత్వంలో ఇచ్చినటువంటి పాత్రికేయుల నివేశన స్థలాల సమస్య పరిష్కారం కోసం కృషిచేస్తానని, గత ప్రభుత్వ హయంలో ఎమ్మెల్సీగా ఉన్న వ్యక్తి చేసిన తప్పును మరల చేయకూడదనే ఉద్దేశ్యంతో ముందుకు వెళ్తున్నట్టు, ఆలస్యం అయిన త్వరలో జర్నలిస్టుల సమస్యకు పరిష్కారం అయ్యేందుకు కృషి చేస్తానని తెలిపారు. సమస్య తెలిసిన కావాలనే జర్నలిస్టులను, ఎల్ఐసి వారిని మోసం చేశారని, ప్రజా ప్రభుత్వంలో ఎలాంటి మోసం చేయకూడదనే ఉద్దేశ్యంతో ఉన్నామని తెలిపారు.

# కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి...ఆందోళన చెందుతున్న రైతులు

## - వరి ధాన్యం సేకరణలో కాంగ్రెస్ పార్టీ విఫలం అయింది - బిజెపి మండల అధ్యక్షుడు బండారి మహేష్ డిమాండ్

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోళ్లు ఎక్కడికక్కడ పేరుకు పోయిన వరి ధాన్యం  బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని ఆ పార్టీ బీజేవైఎం మండల అధ్యక్షుడు బండారి మహేష్  అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ కొబ్బరికాయలు కొడుతూ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం కాదు అకాల వర్షాల నుంచి రైతులను ఆదుకొని ధాన్యాన్ని తూకం వేయాలని చెప్పారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పోసి నెల రోజులు గడుస్తున్న తూకం ప్రారంభించలేదు ఫోటోలు దిగేందుకు ప్రారంభించారు కనీసం ఒక్క లోడు మందం కూడా దూకం వేయలేదని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తూకం చేయకపోతే అన్నదాతల పక్షాన నిలబడి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని



హెచ్చరించారు. కాంగ్రెస్ను నమ్మి రైతులు ఓట్లేస్తే ఆరు కాలం కష్టపడి పండించిన పంటను కూడా ప్రభుత్వం కొనుగోలు చేయకుండా చుక్కలు చూపిస్తున్నారని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాలు ఊరుకు రెండు కిలోమీటర్ల దూరంలో ఉండడంతో రైతులు అటవీ అడవి ప్రాంతంలోకి వెళ్లి కావాలి వేచి ఉండాల్సిన పరిస్థితి కనీసం కొనుగోలు కేంద్రాల్లో లైట్ సౌకర్యం కూడా కల్పించలేదు. అలాగే ఐకెపి సెంటర్ వద్ద ఏర్పాటుచేసి సరైన వసతులు ఏర్పాటు చేసి త్రాగునీరు సౌకర్యం ఏర్పాటు చేయాలని అన్నారు. వరి ధాన్యం సేకరణలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. పేరుకే తాడిపత్రి కవర్లు ఇస్తామని చెప్పి కనీసం ఒక రైతు కూడా ఇవ్వలేదు అటవీ ప్రాంతంలో ఉండడంతో అడవి జీవరాశులతో కావలికి వెళ్లి భయభ్రాంతులకు గురవుతున్న రైతులు  సన్న నరకానికి రూ. 500 బోనాస్ ఇవ్వడం దేవుడెరుగు, అసలు ధాన్యమే కొనడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని తడిసిన మొలకెత్తిన ధాన్యాన్ని కొనుగోలు చేసి గిట్టుబాటు కల్పించాలని డిమాండ్ చేశారు.

# మ్యాట్రిమోనీ పేరుతో మోసాలకు పాల్పడుతున్న ఓ జంట అరెస్ట్

## - సైబర్ క్రైమ్ డీఎస్పీ ఎం.వెంకటరమణ

**సూర్య-గోదావరిఖని**

మ్యాట్రిమోనీ పేరుతో మోసాలకు పాల్పడుతున్న ఓ జంటను రామగుండం కమిషనరేట్ సైబర్ క్రైమ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే గత నెల 5న మంచిర్యాల జిల్లాకు చెందిన ఒక వ్యక్తి సదరు భార్యాభర్తల చేతిలో చిక్కుకొని రూ.17 లక్షల మోసపోవడంతో రామగుండం కమిషనరేట్ సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించాడు. ఉన్నతాధికారుల ఆదేశాలతో రంగంలోకి దిగిన ఇక్కడి సైబర్ క్రైమ్ డీఎస్పీ ఎం.వెంకటరమణ, ఇన్స్పెక్టర్ జె.కృష్ణమూర్తి కేసు నమోదు చేసుకొని ఇన్వెస్టిగేషన్ ప్రారంభించారు. అత్యాధునిక  సాంకేతిక పరిజ్ఞానంతో నిందితులను ముత్తారం మండలంలోని హరిపురం గ్రామంలో అదుపులోకి తీసుకుని విచారించారు.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరు జిల్లాకు చెందిన ఎర్ర వెంకట నాగరాజు, ఇక్కడి ముత్తారం మండలం హరిపురం గ్రామానికి చెందిన అతని భార్య సౌజన్య తెలుగు మ్యాట్రి మోనీ డాట్ కామ్ అనే వెబ్సైట్ లో వారి సెల్ ఫోన్ నెంబర్ తో అమ్మాయిల పేరుతో ఫేక్ ప్రొఫైల్ క్రియేట్ చేశారు. అందులో అందమైన అమ్మాయిల ఫోటోలు అప్లోడ్ చేస్తూ అబ్బాయిలకు రిక్వెస్ట్ పెట్టుచూ ఎవరైతే వాటికీ స్పందిస్తారో, వారి దగ్గర నుండి మోసపూరితంగా డబ్బులు వసూలు చేయాలనేది ఇది వారి టార్గెట్. అమ్మకు ఆరోగ్యం బాగాలేదని హాస్పిటల్‌లో ఉందని హాస్పిటల్ కి ఖర్చులకు డబ్బులు కావాలని మాయమాటలు చెప్పి డబ్బులు వసూలు చేసినట్లు తమ విచారణలో వెలుడైనట్లు డిఎస్పీ తెలిపారు. విచారణ అనంతరం ఆ భార్యాభర్తలిద్దరిని అరెస్ట్ చేసి శనివారం జ్యుడిషియల్ రిమాండ్‌కు పంపినట్లు ఆయన తెలిపారు. ప్రజలు మ్యాట్రిమోనీ డాట్ కామ్ అనే వెబ్సైట్ లో గుర్తు తెలియని వ్యక్తుల నుండి రిక్వెస్ట్ రాగానే వాటికీ స్పందించి సైబర్ మోసాలకు గురవకుండా జాగ్రత్తగా ఉండాలని సైబర్ క్రైమ్ పోలీస్ డీఎస్పీ ఎం.వెంకటరమణ కోరారు.

# మాజీ ఎంపీ కెప్టెన్ ను కలిసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

**సూర్య, హుజురాబాద్**



మాజీ రాజ్యసభ సభ్యుడు, టిఆర్ఎస్ వ్యవస్థాపక సభ్యుడు కెప్టెన్ వి. లక్ష్మీకాంతా రావును ఆదివారం ఆయన స్వగృహంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. హుజురాబాద్ నియోజకవర్గం సమస్యలపై, పరిస్థితిపై ఆయనకు వివరించారు.

# నేడు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండలంలోని కమాన్ పూర్, గుండారం, రాజాపూర్, ముల్కలపల్లి, సిద్దిపల్లె, పేరపల్లి గ్రామాల్లో సెర్ఫ్ ఆధ్వర్యంలో సోమవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరుగుతుందని ఐకెపీ ఏ.పీ.ఎం శైలజా శాంతి తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లో రైతులు వరి ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు. మధ్య దళారులకు తక్కువ ధరకు ధాన్యం విక్రయించి నష్టపోవద్దని కోరారు.

# గంజాయి తరలిస్తున్న ముగ్గురి అరెస్ట్

**సూర్య జగిత్యాల**




గంజాయి సరఫరా చేస్తున్న ముగ్గురు నిందితులను ఆదివారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని జగిత్యాల పట్టణ సిఐ వేణు గోపాల్ తెలిపారు. గంజాయి తరలిస్తున్నారనే పక్కా సమాచారం మేరకు రాజీవ్ బైపాస్ చౌరస్తా వద్ద వాహనాల తనిఖీ చేసి స్కూటీపై గంజాయి తరలిస్తున్న జగిత్యాల రూరల్ మండలం బాలపెల్లికి చెందిన జక్కుల మధు, పెగడపల్లి మండలం వెంగళయపేటకు చెందిన రాచర్ల వంశీ, పాలకుర్తి మండలం కుక్కల గూడూరుకు చెందిన నలిమేల వినోద్‌లను పట్టుకున్నామన్నారు. వీరిలో రాచర్ల వంశీ మీద గతం లో రెండు గంజాయి కేసులు, నల్లమల వినోద్ మీద గతంలో ఏడు కేసులు వివిధ పోలీస్ స్టేషన్లో నమోదయ్యాయన్నారు.

# గోపా సంఘ సభ్యులకు ఘన సన్మానం

**సూర్య, రాయికల్**



గోప రాయికల్ మండల శాఖ ఆధ్వర్యంలో రాయికల్ గౌడ సంఘం అధ్యక్షులు ఎన్నికైన ఎనుగందుల శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు పొన్నం శ్రీకాంత్ గౌడ్, కోశాధికారి బండి ప్రవీణు లతో పాటు, 2024 డీఎస్సీ ద్వారా నియామకం కాబడిన ఉపాధ్యాయులు బూర్గుల శ్రీకాంత్,వెంకటేష్ (వీరాపూర్),ల్యాబ్ టెక్నీషియన్ గుగ్గిళ్ల రాములను ఆదివారం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గొప రాయికల్ మండల శాఖ అధ్యక్షులు బత్తినిరంజన్ మాట్లాడుతూ గౌడుల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని నెలకొల్పడానికి రాయికల్ గౌడ సంఘం అధ్యక్షులు ఏనుగందుల శ్రీనివాస్ కృషి చేయాలని సూచించారు.రాయికల్ గౌడ సంఘం అధ్యక్షులు ఎనుగందుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గౌడులు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని సూచించారు.గోప రాయికల్ మండల్ శాఖ ప్రతినెల సమావేశం కావడం పట్ల మండల శాఖను అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పోతుగంటి సురేష్, కోశాధికారి గుగ్గిళ్ళ రాము, ఉపాధ్యక్షులు పొన్నం శ్రీకాంత్, కోశాధికారి బండి ప్రవీణ్, గోప కార్యవర్గ సభ్యులు మోసరుపు శ్రీధర్, మోసరపు సంతోష్,కైరం సత్యం,పెగ్గర్ల నరసయ్య,సుధ వేణు శివకుమార్,కొత్తకొండ నందయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

## - ప్రతి గింజలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం మద్దిమల్ల, బంజేరు గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ లెంకల లక్ష్మణ్ పార్టీ కార్యకర్తలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి గింజను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని  దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో  డైరెక్టర్లు నక్క శ్రీనివాస్, పర్లపల్లి దేవయ్య, గుగులోతు నరహరి, మాలోతి శ్రీరామ్, పెడతనపల్లి చంద్రమౌళి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు  యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బి.టి యాదవ్ , ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రవీందర్, ఎస్టీ సెల్ అధ్యక్షులు హరిలాల్, లచ్చిరాం, ఫ్యాట్ల రవి, గుంటి దేవయ్య, బట్టు కృష్ణ, బట్టు పీరియ, అంగోతూ తులసిరాం ప్యాట్ల మల్లయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నేటితో సమగ్ర కుటుంబ సర్వే ఇండ్ల పరిశీలన ప్రక్రియ పూర్తి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సమగ్ర కుటుంబ సర్వే ప్రక్రియలో భాగంగా నేటి ఆదివారంతో ఎన్యూమరేటర్ల ఇండ్ల గుర్తింపు ప్రక్రియ ముగిసింది. మండలంలో 78 మంది ఎన్యూమరేటర్లు  8 మంది పరిశీలకుల పరిశీలనలో ఈ కార్యక్రమం పూర్తి చేశారు. మండలంలోని ప్రతి గ్రామంలో ఇండ్ల గుర్తింపు సేకరణలో భాగంగా ఇంటింటికి ఎన్యూమరేటర్లు స్టిక్కర్స్ అంటించారు. ఇక ఈ నెల 6 వ తేది నుండి సమగ్ర కుటుంబ సర్వే ప్రక్రియను ఎన్యూమరేటర్లు మండలంలోని అన్ని గ్రామాల్లో  ప్రారంభించనున్నారు. ఇండ్ల గుర్తింపు సర్వే ప్రక్రియ పరిశీలన కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో లలిత, తహశీల్దార్ వాసంతి, ఎంపీ ఓ భాస్కర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల
సోమవారం 4 నవంబర్ 2024



# కొబ్బరికాయలకే పరిమితమైన కొనుగోలు కేంద్రాలు

## - కొనుగోలు కేంద్రాలనుండి ఊరు దాటని వరి ధాన్యం గింజ

**సూర్య, చందుర్తి**

చందుర్తి మండల కేంద్రంతో పాటు మండలం లోని వివిధ గ్రామాలలో స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అలాగే ప్రజా ప్రతినిధులు మండలంలోని సింగిల్ విండోలా ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించడం వరకే పరిమితమైంది. కొను గోలు కేంద్రాలు ప్రారంభించి వారం పది రోజులు కావస్తున్న కొనుగోలు కేంద్రాల నుండి ఒక వరి ధాన్యం గింజ కూడా ఊరు దాటని వైనం ఏర్పడింది. మండలంలో వరి కోతలు 60 శాతం వరకు పూర్తయి దాదాపు 50 శాతం వరకు మ్యాచర్ వచ్చి రైతులు అమ్మడానికి సిద్ధంగా ఉన్న కొనుగోలు కేంద్రాలలో తూకాలు మొదలు కాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. దీనికి తోడు అకాల వర్షాలు రావడంతో ఆందోళనతో రైతులు దళారులను ఆశ్రయించగా దీనిని ఆసరా తీసుకున్న



దళారులు తక్కువ ధరకు కొనుగోలు చేసి రైతులను మోసం చేస్తున్నారని మండల రైతు సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు.

**- రైతుల నుండి వెంటనే ధాన్యమును కొనుగోలు చేయాలి**

చందుర్తి మండల రైతు సంక్షేమ సంఘ అధ్య క్షులు పెంటయ్య రైతు ప్రభుత్వం అని గొప్పలు చెపుతున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వము ధాన్యం కొనుగోలులో ఎందుకు ఇంత నిర్లక్ష్యం వహిస్తుందని వరి కోతల కంటే ముందే మిల్ల ర్లతో ప్రభుత్వము మాట్లాడి మిల్లుల అలర్ట్‌కు సహకరించినట్లయితే సకాలంలో ధాన్యం కొనుగోలు చేస్తే రైతులు దళారుల నుండి మోసపోరని వానకాలం పంట పూర్తయి ఏసంగి పంట మొదలవుతున్న తరుణం వరకు కూడా ప్రభుత్వము ఇప్పటివరకు రైతు భరోసా అందించకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వము రైతులకు శాపంగా మారిందని ఈ సందర్భంగా చందుర్తి మండల రైతు సంక్షేమ సంఘం అధ్యక్షులు చిలక పెంటయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యాన్ని కొనుగోలు చేసి ప్రభుత్వము రైతులను ఆదుకోవాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

# ఆరు గ్యారెంటీలను అమలుచేయకపోతే రాష్ట్ర మంత్రులను అడ్డుకుంటాం

**సూర్య, సిరిసిల్ల టౌన్**

ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయటంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టి స్తుంద ని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ ఆరోపించారు.సిరిసిల్ల తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయకపోతే రాష్ట్ర మంత్రులను అడ్డుకుంటామని హెచ్చరిం చారు. కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కి11 నెలల గడుస్తున్న ఆరు పథకాలను అమలు చేయక పోవడం దుర దృష్టకరమని,రాష్ట్రంలో యువ తను, నిరుద్యోగుల ను,రైతులను,మహిళలను చివరికి వృద్ధులను మోసం చేసిన ఘనత



కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఆరు గ్యారెంటీలలో భాగంగా వంద రోజులలో వృద్ధులకు 4000 పింఛన్,రైతు భరోసా,రైతు రుణమాఫీ,నిరుద్యోగ భృతి,విద్యార్థులకు స్కూటీలు,విద్య భరోసా కార్డు, మహిళలకు 2500 పెన్షన్, తులం బంగారం లాంటి హామీలన్నీ 420 హామీలుగానే మిగిలి పోయాయని ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యల పైన ప్రధాన ప్రతిపక్షంగా పోరాటం చేస్తుంటే అక్రమంగా కేసులు బనాయిస్తున్నారని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు బిఆర్ఎస్ పార్టీ పోరాడుతూనే ఉంటుందని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తామని చెప్పడం సిగ్గుచేటని అన్నారు.కేసీఆర్ తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల ను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్య క్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్, కొండం వెంకటేష్, అనిల్ గౌడ్, మూడం సాయి, దేవరాజు,కస్తూరి సాయి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పోచమ్మ ఆలయానికి నూతన కడప

**సూర్య, బోయినపల్లి**

బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలో శ్రీ పోచమ్మ ఆలయ పునర్నిర్మాణానికి ఆదివారం రోజు వేద పండితులు



సాగర్ ఆధ్వర్యంలో నూతన కడప కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కల్వకోట అరుంధతి రాజేశ్వరరావు దంపతులచే అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాలు స్వీక రించారు. గ్రామ ప్రజలు భక్తులు హాజరై గ్రామ దేవతకు కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకుని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు.

# పట్టభద్రుల ఓటర్ గడువును పెంచాలి

**- అతికం రాజశేఖర్ గౌడ్**

**సూర్య, బోయినపల్లి**



బోయినపల్లి మండలంలోని బూరుగు పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్ పట్టభద్రుల ఎన్నికల ఓటర్ నమోదు గడువు కార్యక్రమాన్ని పెంచాలని ప్రధాన ఎన్నికల అధికారిని ఒక ప్రకట నలో కోరారు. పట్టభద్రుల ఓటర్ నమోదు కార్యక్రమం ప్రారంభమై చాలా రోజులు గడుస్తున్నప్పటికీ ఇంకా కూడా కొంతమంది పూర్తిస్థాయిలో ఓటరుగా నమోదు చేసుకోలేదని ఓటర్ నమోదు శాతాన్ని పెంచే విధంగా ఉండేందుకు గడువును నవంబర్ 6 నుండి మళ్లీ పెంచాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు వేణు యాదవ్, జగదీష్ ,గణేష్ పాల్గొన్నారు.

# పవర్ లూం కార్మికుల సమస్యలపై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు వినతి

**సూర్య, వేములవాడ**

వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కి ఆదివా రం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పవర్ లూం కార్మికుల సమస్యల పరిష్కారంకు కృషి చేయాలని వినతిపత్రం అందజ



శారు. ఈ సందర్భంగా వర్క్ టూ ఓనర్ పథకాన్ని త్వరగతిన కార్మికులకు ఇవ్వాలని, వర్క్ టూ ఓనర్ షెడ్ లను గోదాములుగా గాని, ఇతర ఇండ స్ట్రీస్‌కు గాని కేటాయించవద్దని పేర్కొన్నారు. గత 4 సంవత్సరాల క్రితం నాటి వేతన ఒప్పందాన్ని నేటికి అమలు పరచని యజమానులపై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ సంక్షేమాలన్ని కూడా కార్మికుల మరణాల వల్ల మాత్రమే వచ్చాయని, యజమానులు గుర్తించాలని, 2023 సంవత్సర 10 శాతం యారన్ సబ్సిడీ కార్మికులకు అందించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు, జిల్లా అధ్యక్షులు అజ్జ వేణు, పెంట మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే సత్యం

**సూర్య, బోయినపల్లి**

బోయినపల్లి మండలం మర్లపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కాంగ్రెస్ నాయకులు భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదం లో గాయపడగా ఆదివారం రోజు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిఎంఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కూస రవీందర్, నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ 'ఆది' చేతులమీదుగా అవార్డుల ప్రధానోత్సవం

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలో ఈశ్వర గారి ముక్తేశ్వరి ఫౌండేషన్, సాంఘిక, సామా జిక, సాహితి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం సాహితి అవార్డుల ప్రధా నోత్సవ కార్యక్రమం నిర్వహించారు. దీనికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్య క్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పలువురికి అవార్డులను ప్రదానో త్సవం చేశారు.

# రైతులను మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం

**- బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్**

**సూర్య, చందుర్తి**



తెలంగాణలో ప్రజా ప్రభుత్వం, రైతు ప్రభుత్వం అని చెప్పుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలును నిర్లక్ష్యంచేస్తుంది అని బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షుడు సిరికొండ శ్రీనివాస్ విమర్శించారు. ఆదివారం చందుర్తి మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 6 గ్యారం టీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మద్దతు ధరతో పాటు 500 బోనస్ అని చెప్పి రైతులను మోసం చేసిందేగాక మద్దతు ధర ఇచ్చి కనీసం ధాన్యం కొనుగోలు చేసే పరిస్థితి లేదన్నారు. రైతుల కష్టాలను గాలికి వదిలేసి రైతుబంధు ఇవ్వక, రుణమాఫీ చేయక ధాన్యము కొనుగోలు చేయక రైతులను మోసం చేసిందన్నారు. రైతులు ఈ ప్రభుత్వా నికి ధాన్యం అమ్మితే డబ్బులు ఇస్తాదో ఇవ్వదో భయంతోనే దళారులకు అమ్ముతున్నారని ఇప్పటికైనా రైతులను భరోసా ఇచ్చి వెంటనే దాన్ని కొనుగోలు చేయాలని లేకపోతే తీవ్ర ఆందోళన కార్యక్రమాలు చేప డతామని పిలుపునిచ్చారు. అన్నదాతలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభు త్వంను స్థానిక సంస్థల్లో బుద్ధి చెప్పాలని ఆయన కోరారు.

# సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రభుత్వ విప్‌కు ఆహ్వానం

**సూర్య, వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి సన్నిధిలో కార్తీక దీపోత్సవం సంద ర్భంగా నిర్వహించనున్న సాంస్కృతిక కార్యక్రమాలకు రావాల్సిందిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను క్యాంప్ కార్యా లయంలో ఆదివారం ఈఓ కె వినోద్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర దేవాదాయ శాఖ ఆదేశాలతో రాజన్న ఆలయ ప్రాంగణంలో సామూహిక దీపోత్సవం పురస్కరించుకుని సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఈఓ కె వినోద్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్థానాచారి అప్పాల భీమాశంకర్, ప్రధాన అర్చక చంద్రగిరి శరత్,తమ్మలి ముఖ్య అర్చక కట్టారి వెంకన్న పర్యవేక్షకుకు వరి నర్సయ్య, అకౌంట్స్ అడ్వైజర్ ఆగం రావు ఉన్నారు.

# సొడాలమ్మ ఆలయ నిర్మాణానికి భూమి పూజ

**సూర్య, గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం సముద్రలిం గాపూర్ గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో సొడాలమ్మ ఆలయ నిర్మా ణానికి ఆదివారం భూమి పూజ చేశా రు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు ఎక్కలదేవి మహేష్ యాదవ్, మాజీ సెస్ డైరెక్టర్ కొక్కు దేవేందర్ యాదవ్, మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, కో ఆపరేటివ్ డైరెక్టర్ రామాంజనేయులు, కిషన్ గౌడ్, అంజయ్య యాదవ్, కుంటయ్య యాదవ్,మల్లేశం,మానుక రాములు యాదవ్, ఎల్లం యాదవ్, తిరుపతి యాదవ్, కిషన్ యాదవ్, అనిల్ యాదవ్, మధు యాదవ్, భూమయ్య యాదవ్ యాదవ సంఘ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కొండూరు పరామర్శ

**సూర్య, గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామ మాజీ ఎంపీటీసీ ఎర్రం అంజిరెడ్డి తల్లి రామవ్వ ఇటీవల మరణించగా ఆది వారం న్యాప్ కాబ్ చెర్మన్ కొండూరు రవీందర్ రావు కుటుంబాన్ని పరామర్శిం చి మృతురాలి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వీరి వెంట సెస్ డైరెక్టర్ గోరినేని నారాయణ రావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాప గారి వెంకట స్వామి గౌడ్ నాయకులు కొమిరిశెట్టి లక్ష్మణ్, రాజు, గడ్డి హరీష్, రమేష్ శేఖర్ గౌడ్ బాల్ రెడ్డిలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## - సన్న వడ్లు ప్రతి క్వింటాల్‌కు 500 బోనస్ - పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

రైతుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పేర్కొన్నారు. ఆదివారం కాల్వ శ్రీరాంపూర్ మండలం వెన్నంపల్లి, జాఫరాన్ పెట్, ఇది లాపూర్ గ్రామాల్లో కునారం సింగిల్ విండో, ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే విజయ రమణా రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల కళ్ళల్లో ఆనందము చూడట మే కాంగ్రెస్ ప్రభుత్వానికి శ్రీరామరక్ష అని, రైతులు పంటలు సాగు మొదలుకొని దాన్యం అమ్ముకునేంతవరకు రైతుల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసి రుణాలు అందించామని, పరిమితి లేకుండా ప్రతి రైతు పండించిన సన్నవడ్లు ప్రతి కింటా



లుకు రూ 5వందల బోనస్ అందజేస్తున్నట్లు తెలిపారు. ముసలి కన్నీరు కారుస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకుల మోసపూరిత మాటలను నమ్మ వద్దని, వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండా లని కోరారు. నియోజకవర్గంలో తాను ఎమ్మెల్యే గా గెలిచినప్పటి నుంచి వడ్ల కొనుగోలులో గింజ కటింగ్ లేకుండా చూస్తున్నామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోగాని మిల్లుల్లోగాని దాన్యం లో కోత విధిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని, కేంద్రాల్లో 41 కిలోల చొప్పున మాత్రమే తూకం వేయాలని అధికంగా తూకం వేస్తే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. గత ప్రభుత్వంలో క్వింటా లుకు పది, 12 కిలోల వరకు వడ్ల ధాన్యాన్ని కటింగ్ చేశారని, కాంగ్రెస్ హయాంలో కటింగ్ మాటే ఉండదని ఆయన స్పష్టం చేశారు. రైతులు కేంద్రాల్లోకి దాన్యాన్ని ఆరబెట్టి తీసుకురావాలని సూచించారు. అంతకుముందు గ్రామాలకు వచ్చిన ఎమ్మెల్యే విజయ రమణారావుతో పాటు పలువురు నాయకులను స్థానిక నాయకులు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ గజవెల్లి పురుషోత్తం, మాజీ ఎంపీపీ గొపగోని సారయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, ఏపీఎం ఆషాడపు కనకయ్య, సీఈవో కొల్లేటి విజేందర్, నాయకులు డొంకెన మొగిలి, గాజనవేన సదయ్య, ఈద సత్యనారా యణ రెడ్డి, బంగారు రమేష్, ఎండి సజ్జు, మాదాసి సతీష్, కాసం శ్రీనివాస్ రెడ్డి, జెట్టి దేవన్న, కారుకూరి సత్యనారాయణ, జిన్న రామచంద్రారెడ్డి, మార కిషోర్, యాదగిరి శ్రీనివాస్, శ్రావణ్, రాజయ్య, మోహన్, కొము రయ్య, రవి, మధు, రాజు, కేంద్రాల నిర్వహా కులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులందరిని ప్రభుత్వం తక్షణమే పర్మినెంట్ చేయాలి

## - ఏఐటియుసి మున్సిపల్ సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కే రవిచందర్ ,జైపాల్ రెడ్డి

**సూర్య మెట్‌పల్లి**

మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులను తక్షణమే పర్మినెంట్ చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని. ఏఐటియుసి మున్సిపల్ సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులుకే రవిచందర్,వనంపల్లి జైపాల్ రెడ్డిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని మహాజన్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర స్టాఫ్ అండ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) నాల్గవ మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ప్రమాదంలో మరణించిన కార్మిక కుటుంబానికి 25 లక్షలు ఎక్స్గ్రేషియా కార్మిక



కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికు లందరినీ తక్షణమే పర్మనెంట్ చేయాలని కార్మికు లకు తక్షణమే పిఆర్సి ఇవ్వాలని డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లాలో వేలాదిమంది కార్మి కులు పనిచేస్తున్నారని ఈఎస్ఐ డిస్పెన్సరీ తక్ష ణమే ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపల్ కార్మికులందరికీ ట్రెజరీ ద్వారా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతకు ముందు ఇటీవల పదవి విరమణ పొందిన కార్మికురాలిని ఘనంగా సన్మానించి. మున్సిపల్ కార్మిక సంఘం నూతన కమిటీని ప్రకటించారు.

**నూతన కార్మిక సంఘం ఎన్నిక**

మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షుడిగా బర్ల లక్ష్మణ్, గౌరవ అధ్యక్షురాలిగా బి.మధురమ్మ, సలహాదారుగా హుస్సేన్, కార్యనిర్వాక అధ్యక్షు డిగా ఎల్ మహేష్ కుమార్, ఉపాధ్యక్షులుగా ఎల్ సంజీవ, డి.తిరుపతమ్మ, ప్రధాన కార్యదర్శి టి.నవీన్, సహాయ కార్యదర్శులుగా ఎల్.మహేష్, బి.నర్సయ్య, డి.లక్ష్మి, ఆర్గనైజర్ సెక్రెటరీలు యు. శ్రీను, జై.సాయిలు, కోశాధికారి ఎల్.శ్రీకాంత్‌తో పాటు,ఎగ్జిక్యూటివ్ మెంబర్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర కమిటీ తెలిపింది.

# స్వార్థ చింతన ఉంటే నిలదీయండి

## - కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు స్వేచ్ఛ - ప్రజా సమస్యలపై ప్రభుత్వంతో మాట్లాడుతా - ప్రొఫెసర్ కోదండరాం

**సూర్య, హుజురాబాద్**

తెలంగాణ ఏ ఒక్కరి వల్ల సాధ్యపడలేదని, అందరి పోరాటంతో వచ్చిందని, నాలో స్వార్థ చింతన ఉంటే నిలదీయాలని టీజేఎస్ అధ్యక్షులు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలో టీజేఎస్ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మాటా మంతి కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్సీ కోదండరాం హుజురాబాద్ కు చేరుకోగానే అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించా రు. అనంతరం సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్ వరకు ప్రజలు, అభిమానులు, ప్రజాసంఘాల నాయకులు ఘనంగా ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన తర్వాత పదేళ్లు టిఆర్ఎస్ అధికారంలో ఉందని, కేవలం ప్రభుత్వ పెద్దలు బాగుపడ్డారు తప్ప ప్రజలు ఎలాంటి ప్రయోజనం పొందలేదని అన్నారు. నిర్బంధాల మధ్య నియంత పాలన సాగిందని, గత ఎన్నికల్లో ప్రజలు మార్పు కోరుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ప్రజలకు స్వేచ్ఛ ఉందని, గత ప్రభుత్వ పద్ధతిలో కాకుండా ఈ ప్రభుత్వం ప్రజాస్వామ్యయుత పద్ధతిలో నడుస్తుందని, అందుకే ప్రజా సమస్యలపై ప్రభుత్వంతో మాట్లాడుతున్నానని, తాను మౌనంగా లేను అని



ఆయన స్పష్టం చేశారు. తాను ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ప్రభుత్వానికి వారధిలా ఉన్నానని అని అన్నారు. తెలంగాణ అనేక నిరస న కార్యక్రమాల వల్లే తెలంగాణ రాష్ట్రం సాధిం చాం అని, అందరూ కలిసి పోరాటం చేయడం వల్లనే తెలంగాణ వచ్చింది తప్ప ఒక్కరి వల్ల రాలేదని అన్నారు. ఉద్యోగుల డిఏ, జాబ్ క్యాలెం డర్ ప్రభుత్వం ప్రకటించినందున నిరుద్యోగుల కు ఉద్యోగాలు వస్తాయని అన్నారు. గత ప్రభు త్వం మేము ప్రజా సమస్యల కోసం పోతే చిల్లర గాళ్ళు వాళ్ళు మాట్లాడవలసిన అవసరం లేదని అన్నారు. గత ప్రభుత్వానికి, నేటి ప్రభుత్వానికి చాలా తేడా ఉందని, అది ప్రజలకు అర్థమైందని అన్నారు. మూసి నది పురుద్ధరించే కార్యక్రమం ప్రజల ఇల్లు కూలగొట్టే కార్యక్రమం కాదని, అది అభివృద్ధి కార్యక్రమం అవుతుంది అని అన్నారు. ఆర్టిసి ప్రభుత్వంలో విలీనం అయిందా కాలేదా అనే స్పష్టత రావాలని అన్నారు. అప్పు తెచ్చిన ఎటువంటి అభివృద్ధి జరుగలేదని, తెచ్చిన అప్పులు కాళేశ్వరం ప్రాజెక్టుకు పెడితే కనీసం యాభై వేల ఎకరాలకు కూడా నీళ్లు రావడం లేదని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో విద్యుత్ వ్యవస్థ అప్పుల పాలయిందని, విద్య వ్యవస్థలో తెలంగాణ రాష్ట్రం వెనుకబడి ఉందని, జర్నలిస్టులకు, న్యాయవాదులకు ఇండ్ల స్థలాలు ఇవ్వలేదని అన్నారు. రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను విధ్వంసం చేసి కొంత మంది నాయకులు ఆస్తులు సంపాదించుకున్నారని, గత ప్రభుత్వంలో భార్య భర్తలు మాట్లాడుకోవాలంటే ఫోన్ ట్యాపింగ్ భయం ఉండేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో పని ఎక్కువ అయింది, పత్రికల్లో రావడం తక్కువైందని, ప్రజాస్వామిక తెలంగాణ సాధించడమే అందరి కర్తవ్యం అని అన్నారు. పివీ జిల్లా ఏర్పాటు కోసం కృషి చేస్తానని అన్నారు. తన పోరాటం వల్లనే ఎమ్మెల్సీ పదవి వచ్చిందని, ప్రజల కోసం పనిచేస్తానని ఆయన అన్నారు. ఈ సమావేశంలో హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు, టీజేఎస్ జిల్లా అధ్యక్షులు ముక్కెర రాజు, ప్రజా సంఘాల నాయకులు వేల్పుల రత్నం, పలకల ఈశ్వర్ రెడ్డి, రుద్రారపు రామచంద్రం, పాక సతీష్, ప్రభాకర్, మార్త రవీందర్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**సూర్య-సుల్తానాబాద్**



సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో ఒకటి, 11వ వార్డులలో పలు అభివృద్ధి పనులకు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదివారం శంకు స్థాపనలు చేశారు. 41 లక్షల 21 వేల రూపాయల టియుఎఫ్ఐడిసి నిధుల తో సి.సి రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ వార్డుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ గాజుల లక్ష్మి రాజమల్లు, మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మున్సి పల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత -కృష్ణ, వార్డు కౌన్సిలర్లు పసెడ్ల సమత సంపత్, రేవెల్లి తిరుపతి కాంగ్రెస్ నాయకులు సాయిరి మహేం దర్, పన్నాల రాములు చిలుక సతీష్, వెగలం అబ్బయ్య గౌడ్, మూస్కుల రవీందర్, గరిగే శ్రీనివాస్, సంతోష రావు తదితరులు పాల్గొన్నారు.

# వరి కోనుగోలు కేంద్రం ప్రారంభం

**సూర్య-కథలాపూర్**



మండలంలోని తక్కళ్ళపల్లి గ్రామంలో ఆదివారం సిరికొండ ఫాక్స్ ఆద్వర్యంలో వరి కోనుగోలు కేంద్రంను ఫాక్స్ వైస్ చైర్మన్ నరేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కోనుగోలు కేంద్రంలోనే ధాన్యం తరలించి మద్ధతు ధరను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫాక్స్ సభ్యులు తోట చౌదరి, బూపెల్లి లత, సి ఈ వో రాం ప్రసాద్, గ్రామ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు ఏలేటి వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షుడు దమ్మ లక్ష్మా రెడ్డి,సభ్యులు తోట గంగారెడ్డి, చిలివేరి రమేశ్,బద్దినపల్లి మోహన్, అదునాల సాయబు, క్యాతం చిన్నరెడ్డి, వెంపేట మహిపాల్ రెడ్డి,పిడుగు రాజేశం, కొమ్ముల ప్రవీణ్, కోట లక్ష్మి నర్సయ్య, క్యాతం రాజేష్,మారంపల్లి గంగారెడ్డి, కొప్పెర తిరుపతి రెడ్డి, ఫాక్స్ అధికారులు బూపెల్లి నల్ల గొండయ్య,రాజ శేఖర్, రైతులు ఉన్నారు.

# రైతు వారధి సహాయం

**సూర్య పెగడపల్లి**



ప్రజలకు కల్తీ లేకుండా నాణ్య మైన ఆహార సరుకులను అందిస్తున్న రైతు వారధి సంస్థ ఆధ్వర్యంలో మండలం లోని బతిక పల్లి గ్రామానికి చెందిన ఇందూరు ప్రమీల అనారోగ్య కారణాలతో మృతి చెందగా, రైతు వారిది సంస్థ యజమాని క్యాస మధు ఆదివారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆహార వస్తువులు 25 కిలోలు బియ్యం బస్తా అందజేశారు. ఈ కార్యక్ర మంలో షేక్ షకీల్, మద్దెల అశోక్, క్యాస సాగర్, అంజన్న, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కటుంబానికి మాజీ మంత్రి కొప్పుల పరామర్శ

**సూర్య వెల్గటూర్**



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మం డల కేంద్రనికి చెందిన వ్యాపాం వేత్త రేణిగుంట ప్రసాద్ తల్లి రేణిగుంట చిలకమ్మ కొద్దీ రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.అయన వెంట మూగల సత్యం, ఏలేటి క్రిష్ణారెడ్డి,జూపాక కుమార్, రంగు తిరుపతి, రేగొండ రామన్న, పల్లెర్ల భూమయ్య ఉన్నారు.

# తోటి మిత్రులకు సహాయం చేసిన పూర్వ విద్యార్థులు

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రంలో గత పది రోజుల క్రితం ఏర్పా టు చేసిన పూర్వ విద్యార్థులు 1999-2000 పూర్వ విద్యా ర్థులు గెట్ టు గెదర్ ప్రోగ్రాం ఏర్పాటు చేయగా, తోటి విద్యార్థుల ఆర్థిక పరిస్థితులను చూసి పోతుల బాపురావు కుటుంబానికి పదివేల రూపాయల ను విద్యార్థులకు పూర్వ విద్యార్థులు వారి ఇంటి వద్దకు వెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నీల కుమార స్వామి, ఉయ్యాల రాజు, గెల్లు కుమారస్వామి, సమ్మన్న, మహమ్మద్ అమర్, మోటం శ్రీనివాస్, మమ్మద్ కాజా, పిట్టల సురేష్, కళ్యాణం రాజు, ఎం. శ్రీనివాస్, కోమల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# డబ్బులు రావడం లేదని వంతెన పనులు నిలిపివేసిన కాంట్రాక్టర్

## - ఇబ్బందుల్లో అడవి పదిర గ్రామస్తులు
## - అధికారులకు వినతిపత్రం సమర్పించిన పట్టించుకున్న పాపను పోలేదు
## - ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జాలపెల్లి మనోజ్ కుమార్

**01 సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండలం అడవి పదిర గ్రామంలో నిలిచిపోయిన వంతెన నిర్మాణ పనులు మొదలు పెట్టి పూర్తిచేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జాలపెల్లి మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం అడవి పదిర గ్రామ బస్టాండ్ ఆవరణంలో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. వీరికి మద్దతుగా టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సురేష్ నాయక్ పార్టీ కార్యకర్తలతో కలిసి మద్దతు తెలిపారు. ఒక్క రోజు దీక్ష నిర్వహించారు. ఉదయం 9:30 నిముషాలకు ప్రారంభించి సాయంత్రం 4 గంటలకు విరమించారు. ఈ సందర్భంగా మనోజ్ కుమార్ మాట్లాడుతూ.. అడవి పదిర గ్రామంలో గత ప్రభుత్వంలో వంతెన మంజూరు అయ్యింది. దానిని కొన్ని నెలల క్రితం పనులు ప్రారంభించి మధ్యలో నిలిపివేశారు. మధ్యలో నిలిపివేయడానికి కారణం ఏంటని కాంట్రాక్టర్ ని అడగగా దానికి సంబందించిన బిల్లు రాలేదని చెబుతున్నాడని అన్నారు వంతెన పూర్తి కాకపోవడంతో గ్రామంలోని ప్రజలు, రైతులు, విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నా పరిస్థితిఉందని ప్రయాణాలు చేయాలి అంటే లాల్సింగ్ తాండా మీదుగా 3 కిలోమీటర్లు నడిచి



ప్రయాణాలు చేస్తున్నారని, రైతులు వరి కోసి వడ్లు ఆరాబేట్టి కుప్పలు చేశారు. కానీ వడ్లు మిల్లుకు వెళ్ళాలి అంటే గ్రామంలోకి దారి లేక లారీలు రాలేని పరిస్థితి ఉందన్నారు. ఉన్నత అధికారులకు వినతి పత్రాలు సమర్పించిన అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు. కనీసం వంతెన ప్రక్కన డైవర్షన్ రోడ్డు కూడా లేక ఇబ్బందులు పడుతున్నారని ప్రస్తుతం డైవర్శన్ రోడ్డు నిర్మించి వడ్లు రైస్ మిల్ కు వెళ్ళేలా చేసి రైతులు ఇబ్బందులు పడకుండా చూసి నిలిచిపోయిన వంతెన నిర్మాణ పనులు వేగవంతంగా చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించని యెడల ఉద్యమం ఉద్రిక్తం చేస్తామని హేచ్చరించ్చారు. అనంతరం దీక్షకు మద్దతుగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సురేష్ నాయక్ పార్టీ కార్యకర్తలతో కలిసి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సురేష్ నాయక్ మాట్లాడుతూ.. వంతెన నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని టిఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రైతులు మల్లయ్య,రవి, రాజం, శంకర్, ఆంజనేయులు,మడుపు తిరుపతి రెడ్డి, సహకార సంఘం ఉపాధ్యక్షులు ప్రభాకర్, తిప్పవరం భాస్కర్ ,బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జాలపెల్లి సుదర్శన్, రాధారపు కిషన్, రామచంద్రం,యువకులు సుధార్శన్,బాలకిషన్, నరేష్, క్రాంతి, విష్ణు,మనోభిషేక్,కార్తిక్, రాభిన్సన్, హరోన్ తదితరులు పాల్గన్నారు.



# విద్యార్థుల మేస్ చార్జీల పెంపు మంచి పరిణామం మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ధన్యవాదాలు

## - బీసీ సంక్షేమ సంఘం మరియు అనుబంధ సంఘాలు

**05 సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రంలో పెరిగిన ధరల ప్రకారం గురుకుల హాస్టల్ విద్యార్థుల పేమెంట్ చార్జీలు పెంచాలని తాము గత ఎనిమిదేళ్లుగా చేస్తున్న పోరాటం నేడు ఫలించిందని విద్యార్థుల చార్జీలను ఒకే దఫా 40 శాతం పెంచినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నా రోజు రాకేష్ చారి తెలిపారు. మెస్ చార్జీలు పెంపును హర్షిస్తూ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి పూల బొకే ఇచ్చి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా బడుగు బలహీన వర్గాల విద్యార్థులు మిస్ చార్జీలు గత ప్రభుత్వం పెంచకపోవడంతో చాలీచాలని ఆహారంతో సంక్షేమ హాస్టల్ లో విద్యార్థులు పస్తులుండి చదువుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ధరలు



100 శాతం పెరిగినప్పటికీ మిస్ చార్జీలు మాత్రం 20 శాతం కూడా పెరగకపోవడంతో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం దొరకక చాలీచాలని హర కొరక వసతులతో విద్యార్థులు తీవ్ర అనారోగ్యానికి పాలయ్యారని బిసి సంక్షేమ, విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ల ముట్టడిలు, నిరసనలు తరగతుల బహిష్కరణల లాంటి పోరాటాలు చేయడం జరిగిందన్నారు. ఈ పోరాటాల మూలంగానే సమస్యను గుర్తించిన ప్రభుత్వం ఇప్పటికైనా మేలుకొని ఒకే దఫా 40% పెంచడం శుభ పరిణామమన్నారు. భవిష్యత్తులో పెరిగే ధరల ప్రకారం ప్రతి ఏటా ఎప్పటికప్పుడు ఉద్యోగుల జీతభత్యాలు పెంచిన విధంగానే మెస్ చార్జీలను పెంచుతూ అందుకు సరిపడే బడ్జెట్ ను విడుదల చేయాలని దొగ్గలి శ్రీధర్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. అలాగే కాస్మెటిక్ చార్జీలను పెంచడం అభినందనీయమని అన్నారు. ఇదే సమయంలో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ గురుకులాల సొంత భవనాలు నిర్మించి మౌలిక వసతులు కల్పించి విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. అంతేకాక అప్పటి ప్రభుత్వం కరీంనగర్ లోని సప్తగిరి కాలనీ లో కేటాయించిన భూమిని బిసి భవనం, ఆడిటోరియం వెంటనే నిర్మించాలని, జ్యోతిబాపూలే మైదానంలో మహాత్మ జ్యోతిబాపూలే మరియు సావిత్రిబాయి పూలే విగ్రహాలను ఏర్పాటు చేయాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలని కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాచర్ల అంజయ్య గౌడ్ తో పాటు సంఘం నాయకులు పాల్గొన్నారు.

# స్వచ్ఛధనం,పచ్చ ధనం పై సాంస్కృతిక సారదుల కళా ప్రదర్శన

**సూర్య బోయినపల్లి**

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో బోయినిపల్లీ మండలం మాన్వాడ గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి పొత్తూరి రాజు కళా బృందం కళా ప్రదర్శన ఇచ్చారు. చెట్లు మానవజాతి మనుగడకు మూలం కావున ప్రాణవాయువును అందించే చెట్లను పెంచాలి. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి,బట్ట సంచులను వాడాలని,మన ఇంటి చుట్టూ వున్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి ,తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీ ల ను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పాట,మాట ద్వారా చక్కని కళా ప్రదర్శన ఇచ్చారు. అదేవిధంగా గ్రామంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరు కూడా గ్రామపంచాయతీ సిబ్బందికి తడి పొడి చెత్తను వేరువేరు చేసి గ్రామపంచా సిబ్బందికి అందించాలని,అదేవిధంగా పరిసరాల పరిశుభ్రత సీజనల్



వ్యాధులపై చక్కని పాటలు పాడి ప్రజలను చైతన్య పరిచారు. అదేవిధంగా సీజనల్ వ్యాధులు పట్ల ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తగా ఉండాలని , తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనంపై గ్రామ ప్రజలకు పాటల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారధి వేములవాడ టీం లీడర్ పొత్తూరి రాజు. కళాకారులు గడ్డం దేవయ్య, పూడూరు సంజీవ్, అంతర్పుల ఝాన్సీ, లావణ్య, కిన్నర శ్రీలత, అనుముల శిరీష, గ్రామ ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య -కోరుట్ల**



కోరుట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల 2000 –2003 సంవత్సరం బ్యాచ్ బీ.కామ్. డిగ్రీ చదివిన పూర్వ విద్యార్థులందరూ ఆదివారంఆత్మీయ సమ్మేళనాన్ని కోరుట్ల లో నిర్వహించడం జరిగింది. 21 సంవత్సరాల తరువాత విద్యార్థిని విద్యార్థులు, ఆ సమయంలో డిగ్రీ కాలేజ్ అధ్యాపకులు క్యాతం వెంకన్న, ప్రస్తుత కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎన్ .సందీప్, పూర్వ విద్యార్థుల సంఘం కార్యవర్గం సభ్యులు కె. ప్రసాద్, కె.రమేష్ మరియు పూర్వ విద్యార్థులు లక్ష్మీనారాయణ, హన్మాండ్లు, బూర్ల నరేష్,గంగాధర్, రాము, తిరుపతిరెడ్డి, గీత, వినీల, సంధ్య, సుభాషిణి, స్వప్న లు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా యమద్వితీయ వేడుకలు

**సూర్య ధర్మపురి**

ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో యమద్వితీయ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. యమ ద్వితీయ పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీలక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం నకు అనుబంధ దేవాలయమైన శ్రీ యమధర్మరాజు వారి దేవాలయం లో ఆదివారం స్వామి వారికి రుద్రాభిషేకం, మన్యసూక్తం, ఆయుష్య సూక్తంతో అబిషేకం, ఆయుష్యహెూమం, హరతి, మంత్రపుష్పం తదితర కార్యక్రమాల ను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్య నిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ, సూపరింటెండెంట్ ద్యావళ్ళ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, అర్చకులు నేరెళ్ల సంతోష్ కుమార్, వొద్దిపర్తి కళ్యాణ్ కుమార్, బొజ్జ సంతోష్ కుమార్, బొజ్జ సంపత్ కుమార్, బొజ్జ రాజగోపాల్, ప్రదీప్ కుమార్, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

## - సీఐ నిరంజన్ రెడ్డి

**సూర్య మెట్‌పల్లి**

లారీలలో ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మెట్‌పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమం గా ఇసుక రవాణా చేస్తున్న లారీని పోలీసులు పట్టుకున్నారు. పట్టణంలోని బస్ డిపో వద్ద తనిఖీలు నిర్వహి స్తుండగా టీఎస్ 16 యుఎ 0006 నంబర్ గల లారీని తనిఖీ చేసి డ్రైవర్ ను విచారించగా కథలపూర్ నుండి అక్రమంగా నిజామాబాద్‌కు ఇసుక తరలిస్తున్నట్లు ఒప్పుకున్నాడని. లారీ డ్రైవర్, ఓనర్‌పై కేసు నమోదు చేసి తదుపరి చర్యల కోసం రెవెన్యూ అధికారులకు ఇసుక లారీని అప్పగించి నట్లు సిఐ తెలిపారు.

# వసతి గృహ విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంపు లో గల ఎస్సి బాలుర వసతి గృహ విద్యార్థుల తల్లిదండ్రులతో వసతి గృహ కార్యాలయంలో ఆదివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వసతి గృహ సంక్షేమ అధికారి శ్రీనివాస్ నాయక్ మాట్లాడు తూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ వసతి గృహాలు, గురుకుల విద్యార్థులకు కాస్మోటిక్ చార్జెస్, డైట్ చార్జెస్ పెంచడం జరిగిందన్నారు. ఈ చార్జీలు ఈ నెల 1 నుండి అమలులోకి వచ్చాయని పెరిగిన చార్జెస్‌కి అనుగుణంగా నూతన మెనూ ఏర్పాటు గురించి తల్లి తండ్రుల నుండి సూచనలు తీసుకోవడం జరిగిందన్నారు. అనంతరం విద్యా ర్థుల తల్లిదండ్రుల కమిటీ తరపున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞ తలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ అధ్యక్ష కార్య దర్శులు రమేష్, లక్ష్మీ నర్సయ్య, సభ్యులు భాగ్య, లాస్య, స్వప్న, ఇతర విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులు తల్లిదండ్రులు, సిబ్బంది కలిసి సహపంక్తి భోజనం చేసారు.

# పిఎస్ఆర్ అభిమానికి, ఆత్మీయ పరామర్శ

**సూర్య ఎండపల్లి**

మండలంలోని పాత గూడూరు గ్రామానికి చెందిన పిఎస్ఆర్ అభిమాని మాజీ గ్రామ వార్డు సభ్యులు గంగాధరి మల్లే శం ఇటీవల పాముకాటుకు గురై కరీంనగర్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నరు, ఈ విషయం తెలుసుకున్న పొనుగోటి శ్రీనివాస రావు (బాపు) మంజుల దంపతులు బాధితున్ని పరామర్శించి, 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి తన అభిమానిపై ఉదారతను చాటారు.